ఆకాశవాణి హైదరాబాద్

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 30.09.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో ఆరోగ్య సంరక్షణ సదుపాయాలను మరింత విస్తృతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎల్లుండి జార్ఖండ్‌లో 83 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.
3. కర్నాటక, గుజరాత్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్ స్టేడియంలో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్ట్ మ్యాచ్ ఈరోజు నాలుగవ రోజు - బంగ్లాదేశ్ - భారత్‌తో రెండవ ఇన్నింగ్స్ లో 2 వికెట్ల నష్టానికి 26 పరుగులు చేసింది.

--------

## PRESIDENT - CONVOCATION

దేశంలో ఆరోగ్య సంరక్షణ సదుపాయాలను మరింత విస్తృతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆయుష్మాన్ భారత్-ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన అమలు వల్ల మహిళలకు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అపారంగా పెరిగాయని అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రి ఏర్పాటు చేసిన - అటల్ బిహారీ వాజ్‌పేయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్

సైన్సెస్ 10వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ప్రసంగించారు. పటిష్టమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను నిర్మించడానికి ప్రభుత్వం గత పదేళ్లలో చేసిన పనులను ప్రస్తావిస్తూ ముర్ము - వైద్య కళాశాలల సంఖ్య బాగా పెరిగిందని, MBBS , PG సీట్ల సంఖ్య కూడా రెట్టింపు అయిందని అన్నారు. కొత్తగా నిర్మించిన ఎయిమ్స్ శాఖల్లో ఎంబిబిఎస్ కోర్సులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా రాబోయే సంవత్సరాల్లో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ, సదుపాయాలు పెద్ద ఎత్తున అందుబాటులోకి వస్తాయన్న విశ్వాసం వ్యక్తం చేశారు. వైద్యుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన దురదృష్టకర సంఘటనను ప్రస్తావిస్తూ - రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు అన్ని విధాలా కృషి చేస్తారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని అన్నారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పట్ల అనుచితంగా ప్రవర్తించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా కూడా ప్రసంగించారు.

**NSD**

**PM-JHARKHAND VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎల్లుండి జార్ఖండ్‌లో 83 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ప్రధానమంత్రి తన పర్యటన సమయంలో హజారీబాగ్‌లో 79 వేల కోట్ల రూపాయల ఖర్చుతో ధర్ తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్‌ని ప్రారంభిస్తారు. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 549 జిల్లాలు, రెండు వేల 740 బ్లాకుల్లోని 63 వేల గ్రామాల్లో - ఐదు కోట్ల మందికి పైగా గిరిజనులు ప్రయోజనం పొందుతారు. ప్రధానమంత్రి 40 ఏకలవ్య పాఠశాలలను ప్రారంభిస్తారు. 2 వేల 800 కోట్ల రూపాయల విలువైన 25 ఏకలవ్య పాఠశాలలకు కూడా శంకుస్థాపన చేస్తారు. ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కింద 1360 కోట్ల రూపాయల విలువైన బహుళ ప్రాజెక్టులకు మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తారు. వీటిలో రోడ్లు, అంగన్‌వాడీలు, బహుళార్ధసాధక కేంద్రాలు, పాఠశాల హాస్టళ్ల ప్రాజెక్టులు

ఉన్నాయి. దాదాపు మూడు వేల గ్రామాలలో 75 వేల 800 అతి పేద గిరిజన సమూహాల (PVTG) గృహాలకు విద్యుద్దీకరణతో సహా, PM JANMAN క్రింద అనేక లక్ష్య సాధన ప్రాజెక్టులను ప్రధానమంత్రి ఆవిష్కరిస్తారు. వీటిలో 275 సంచార వైద్య శాలల నిర్వహణ, 500 అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, 250 వన్ ధన్ వికాస్ కేంద్రాల ఏర్పాటు, 5 వేల 550 కు మించిన గ్రామాల్లో నల్ సే జల్ ప్రాజెక్టులు ఉన్నాయి.

**NSD**

**JAMAICA PM-VISIT:**

జమైకా ప్రధానమంత్రి డాక్టర్ అండ్రూ హోల్నెస్ ఈరోజు నుంచి నాలుగు రోజుల పాటు మన దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. ఈ ఉదయం న్యూ ఢిల్లీ చేరుకున్న జమైకా ప్రధానమంత్రికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఘన స్వాగతం పలికారు. జమైకా ప్రధానమంత్రిగా ఆయన మన దేశాన్ని సందర్శించడం ఇది మొదటిసారి. అంతకుముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమైకా ప్రధానమంత్రి బహుళపక్ష సమావేశాల సందర్భంగా పలుమార్లు కలుసుకున్నారు. తన పర్యటన సందర్భంగా డాక్టర్ హోల్నెస్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ప్రతినిత్యం చర్చలు జరపడంతో పాటు మన రాష్ట్రపతిని, ఉపరాష్ట్రపతినే కలుసుకుంటారు. మన దేశంలో ఇతర ప్రముఖులను కూడా కలుసుకుని ఆయన వాణిజ్య పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశం అవుతారు. జమైకా ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా అనేక అవగాహన పత్రాలపై సంతకాలు జరగనున్నాయి.

**J&K - POLL ARRANGEMENT:**

జమ్మూ కాశ్మీర్ శాసనసభ ఎన్నికల్లో మూడవ విడతకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు అక్టోబర్ ఒకటో తేదీన 40 శాసనసభ నియోజకవర్గాల్లో చివరి దఫా పోలింగ్ జరగనున్నట్లు ఆకాశవాణి జమ్మూ విలేఖరి తెలియచేస్తున్నారు. ఈ నలభై స్థానాల్లో 24 స్థానాలు జమ్మూలోనూ, 16 ఉత్తర కాశ్మీర్లోను ఉన్నాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా

విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతల్లో జరుగుతున్నాయి. మొదటి విడతలో 61 శాతం పోలింగ్ నమోదు కాగా, రెండో విడతలో 56 శాతం పోలింగ్ నమోదయింది. హర్యానా ఎన్నికలతో కలిసి అక్టోబర్ 8వ తేదీన ఒకే సారి ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ప్రధానంగా భారతీయ జనతా పార్టీకి కాంగ్రెస్ మధ్య జమ్ములోనూ ఇండీ కూటమి, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు జమ్మూ కాశ్మీర్ పీపుల్ కాన్ఫరెన్స్ అభ్యర్థుల మధ్య కాశ్మీర్లోను పోటీ నెలకొంది. కాంగ్రెస్, బిజెపి, NC కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులు పోటీలో నిలిచారు. మాజీ కాంగ్రెస్ నాయకుడు గులాం నబి ఆజాద్ కు చెందిన డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ కూడా ఈసారి ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలబెడుతోంది.

**DAY IMD-WEATHER**

కర్నాటక, గుజరాత్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. తమిళనాడు, మధ్యప్రదేశ్, కేరళ, లక్షద్వీప్‌లలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. ఈ వారంలో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమబెంగాల్ , సిక్కింలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం అంచనా వేసింది.

**NSD**

**NAVY-CONFERENCE**

న్యూఢిల్లీలో వచ్చే నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఇండో-పసిఫిక్ ప్రాంతీయ సదస్సు-2024 జరగనుంది. ఈ సదస్సులో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగిస్తారు. ఈ సదస్సులో సముద్ర వనరులపై దృష్టి కేంద్రీకరిస్తారు. వ్యూహాత్మక స్థాయిలో భారత నావికాదళానికి చెందిన అంతర్జాతీయ సంబంధాలను కలిగి ఉండి, సముద్ర భద్రతా సమస్యలకు పరిష్కారం కనుగొంటారని భారత నౌకాదళం తెలిపింది.

**NSD**

**AWARD**

ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తికి ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని ప్రకటించారు. వచ్చే నెల జరిగే 70వ జాతీయ చలన చిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో ఆయనకు ఈ అవార్డు ప్రదానం చేస్తారు. సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విషయం ప్రకటిస్తూ కోల్కతా వీధుల నుంచి హిందీ చలన చిత్ర శిఖరాల వరకు మిథున్ ప్రయాణం అనేక తరాలకు స్ఫూర్తి కలిగిస్తోందని అన్నారు. భారతీయ చలన చిత్ర రంగానికి ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా సాహెబ్ ఫాల్కే ఎంపిక సంఘం ఈ పురస్కారాన్ని ప్రకటించిందని ఆయన చెప్పారు.

**NSD**

## REVISED CRICKET

కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్ స్టేడియంలో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్ట్ మ్యాచ్ ఈరోజు నాలుగవ రోజు - బంగ్లాదేశ్ - భారత్‌తో రెండవ ఇన్నింగ్స్ లో 2 వికెట్ల నష్టానికి 26 పరుగులు చేసింది. అశ్విన్ రెండు వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు, బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు తమ తొలి ఇన్నింగ్స్ ను 9 వికెట్లకు 285 పరుగుల వద్ద డిక్లేర్ చేసి 52 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. భారత్‌పై మూడు వికెట్ల నష్టానికి 107 పరుగుల వద్ద తన తొలి ఇన్నింగ్స్ ను పునఃప్రారంభించిన బంగ్లాదేశ్ 233 పరుగులకు ఆలౌటైంది. భారత్ తరఫున బుమ్రా మూడు వికెట్లు తీయగా, సిరాజ్, అశ్విన్, ఆకాశ్ దీప్ తలో రెండు వికెట్లు తీశారు.

**NSD**

**PREZ- ABVIMS RML CONVOCATION EARLY**

President Droupadi Murmu addressed the 10th Convocation of the Atal Bihari Vajpayee Institute of Medical Sciences and Dr Ram Manohar Lohia Hospital in New Delhi this evening. In her address, the President said that everyone should understand that the doctors take all measures to save the life of the patients, but still if any untoward incident happens, one should not misbehave with the doctors or hospital staff. She said, many times, in a fit of rage, the family members of the patients misbehave with the healthcare workers which is wrong and condemnable. President Murmu said, no doctor

wants to harm his patients, but sometimes even science does not have all the solutions. Union Health Minister J P Nadda were present on the occasion along with other dignitaries.

**PM-JHARKHAND VISIT**

Prime Minister Narendra Modi will lay the foundation stone, and inaugurate various projects worth over 83 thousand crore rupees on 2nd of next month in Jharkhand. During his visit, the Prime Minister will launch Dharti Aaba Janjatiya Gram Utkarsh Abhiyan with a total outlay of over 79 thousand crore rupees in Hazaribag. This Abhiyan will cover around 63 thousand villages benefitting more than five crore tribal people in 549 districts and two thousand 740 blocks across the country.

The Prime Minister will also inaugurate 40 Eklavya Schools and lay foundation stone for 25 Eklavya Schools worth over two thousand 800 crore rupees. Mr. Modi will also inaugurate and lay the foundation stone for multiple projects under Pradhan Mantri JanjatiAdivasi Nyaya Maha Abhiyan (PM-JANMAN) worth over one thousand 360 crorerupees. These include road, anganwadis, multipurpose centres, school hostels projects.

The Prime Minister will also unveil a series of landmark achievementsunder PM JANMAN, which include electrification of more than 75 thousand 800 Particularly Vulnerable Tribal Groups (PVTG) households in around three thousand villages. It also include operationalization of 275 Mobile medicalunits, operationalization of 500 Anganwadi centres, establishment of 250 Van Dhan Vikas Kendras and saturation of more than five thousand 550 PVTG villages with Nal se Jal.

**DAY IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast Heavy to heavy rainfall at isolated places over Karnataka, Gujarat, Arunachal Pradesh, Assam, Meghalaya today. It also said that heavy rainfall is expected over Tamil Nadu, Madhya Pradesh, Kerala, and Lakshadweep. The weatherman has predicted light to moderate rainfall over Andaman and Nicobar Islands, Sub Himalayan West Bengal and Sikkim during this week.

**NAVY-CONFERENCE**

The 2024 edition of the annual apex-level international conference of the Indian Navy, the Indo-Pacific Regional Dialogue (IPRD) with the theme 'Resource-Geopolitics and Security in the Indo-Pacific'  will be held in New Delhi from 3rd to 5th of next month in New Delhi. Defence Minister Rajnath Singh will address the conference and its focus will be on Marine Resources and Resource Sharing will be focus areas during the

conference. According to the Indian Navy, IPRD is the principal manifestation of the Indian Navy's international engagement at the strategic-level and addresses holistic maritime security issues across the Indo-Pacific. This year's conference would concentrate upon the manner in which traditional and newly identified marine resources are driving contemporary geopolitics and it will shape this in future. Offshore energy resources such as hydrocarbons are likely to retain their geopolitical significance.

**REVISED CRICKET**

In Cricket, Bangladesh were 26 for two in their second innings against India on the fourth day of the second Test match at Green Park Stadium in Kanpur when stumps were drawn today. Ashwin claimed both the wickets. Earlier, the host declared their first innings against Bangladesh at 285 for 9 taking a lead of 52 runs . Bangladesh were all out for 233 after resuming their first innings at 107 for three against India. For India, Bumrah took three wickets while Siraj, Ashwin and Akash Deep took two wickets each. For Bangladesh, Mominul Haque scored highest 107 runs. Day three was called off without a ball being bowled due to wet outfield yesterday. While Day two of the test match was called off due to persistent downpour.

**PRESIDENT - CONVOCATION**

President Droupadi Murmu has said that the central government is continuously making efforts to expand healthcare facilities in the country. She said, due to the implementation of Ayushman Bharat-Pradhan Mantri Jan Arogya Yojana, the access of healthcare facilities to the women has increased immensely. The President was addressing the 10th Convocation Ceremony of Atal Bihari Vajpayee Institute of Medical Sciences Dr Ram Manohar Lohia Hospital organised at Bharat Mandapam in New Delhi today. Highlighting the works done by the government in the last ten years to build a robust healthcare system, President Droupadi Murmu said, the numbers of medical colleges have increased exponentially and the numbers of MBBS and PG seats also doubled. She said, MBBS courses have started in most of the newly built AIIMS. President Droupadi Murmu also expressed confidence that due the steps taken by the government, quality healthcare facilities will be available at larger scale in the coming years. Pointing towards the unfortunate incident of misbehaviour with the Doctors, the President said, everyone should understand that the doctors take all efforts to save the life of the patients. He urged the people not to misbehave with Doctors and hospital staff, if any untoward incident happens. She said, any such incidents are condemnable.
Union Health Minister Jagat Prakash Nadda also addressed the gathering on the occasion.